17 సూర్య
ఎన్టీఆర్ - కృష్ణా
శుక్రవారం 26 ఏప్రిల్ 2024 పేజీలు 8

## జిల్లా ట్రెజరీ కార్యాలయంలో ఏసీబీ దాడులు



మచిలీపట్నం, మేజర్‌న్యూస్ : 10000 రూపాయలు లంచం తీసుకుంటూ ఏసీబీ అధికారులకు పట్టు బడ్డ జూనియర్ అకౌంటెంట్ ప్రసాద్. మచిలీపట్నం మున్సిపాలిటీ డ్రైవర్ ఉద్యోగం చేస్తూ అమీర్ మరణించటం తో భార్యకు మూడునెలల జీతం మంజూరు చేయటకు పదివేల రూపాయలు లంచం డిమాండ్ చేయటంతో బాధితులు ఏసీబీ అధికారులను ఆశ్రయించారు. ఏసీబీ అధికారులు చాకచక్యంగా లంచం తీసుకున్న ప్రసాద్ ను పట్టుకున్నారు. లంచం తీసుకుంటూ ఎకౌంటెంట్ ఏసీబీ అధికారులకు పటు పడటం ఇది రెండోసారి. ఈ రైడ్ లో అవినీతి నిరోధక శాఖ ఎఎస్పీ స్నేహిత, డిఎస్పి సత్యానంద్ తదితరులు పాల్గొన్నారు.

### ఎన్డీయే కూటమి ప్రభుత్వం

## అధికారంలోకి రావడం తథ్యం

**-కేశినేని వెంకట్**

**-35వ డివిజన్ లో ఇంటింటికి ఎన్నికల ప్రచారం**

**-కేశినేని శివనాథ్ తనయుడు వెంకట్ విస్తృత ప్రచారం**

విజయవాడ : జగన్ రెడ్డి ఇచ్చిన హామీలు నెరవేర్చకుండా ప్రజలను మోసం చేశాడు. ఇచ్చిన హామీలన్నీ అమలు చేసినట్లు అబద్దపు ప్రచారం చేస్తూ మరోసారి ప్రజల్ని మోసం చేయటానికి ప్రయత్నం చేస్తున్నాడు.జగన్ ఎన్ని డ్రామాలు ఆడినా ఎన్డీయే కూటమి అధికారంలో వస్తుందని కేశినేని వెంకట్ అన్నారు. బిజెపి జనసేన బలపరిచిన టిడిపి విజయవాడ పార్లమెంట్ అభ్యర్థి కేశినేని శివనాథ్, బిజెపి పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి సుజనా చౌదరి విజయాన్ని కాంక్షిస్తూ శినేని శివనాథ్ తనయుడు కేశినేని వెంకట్ పశ్చిమ నియోజకవర్గం 35వ డివిజన్ లో ఇంటింటికి ఎన్నికల ప్రచారం



నిర్వహించారు. ఈడివిజన్ లోని పూర్ణనంద పేట, రైల్వే క్వార్టర్స్ ప్రాంతాల్లో పర్యటించి ఇంటింటికి వెళ్లి సూపర్ సిక్స్ పథకాల కరపత్రాలు పంపిణీ చేస్తూ ముఖ్యమంత్రిగా అధికారంలోకి రాగానే చంద్రబాబు మహిళలకు అందించబోయే పథకాలు ఓటర్లకు వివరించారు. ప్రతి కుటుంబంలో ఎంత మంది పిల్లలు చదువుకుంటుంటే వారందరికీ తల్లికి వందనం పథకం కింద ఏడాదికి రూ.15వేలు, 18 ఏళ్లు నిండిన ప్రతి మహిళకి నెలకు రూ.1500 ఆర్థిక సాయం అందజేస్తారని తెలియపర్చారు. ఎన్డీయే అధికారంలోకి వచ్చిన రోజే ప్రజాస్వా మ్య పాలన, ప్రజల కష్టాలు తీరే రోజులు వ స్తాయన్నారు. కనుక ఎన్డీయే అభ్యర్దులైన సుజనా చౌదరికి కమలం గుర్తు పై , ఎంపి అభ్యర్థి శివనాథ్ కి సైకిల్ గుర్తు పై ఓటు వేసి భార మెజార్టీతో గెలిపించాలని విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో డివిజన్ ప్రెసిడెంట్ బూదాలి నందకుమారి , సెక్రటరీ ఇత్తడి నాగలక్ష్మీ, ఇత్తడి చార్లెస్ , క్లస్టర్ తరువాయి 2లో..

### గుడివాడ వైసీపీ అభ్యర్థి కొడాలి నానికి

# జననీరాజనాలు



**-భారీ జన సందోహం నడుమ ప్రజానీకం, వైసీపీ శ్రేణులు అభిమాన కెరటంలా వెంటారాగ గుడివాడ వీధుల్లో కోలాహలంగా సాగిన కొడాలి నాని నామినేషన్ ర్యాలీ.**

**-గుడివాడ గడ్డ కొడాలి నాని అడ్డా అంటూ నినాదాలు, వృషభరాజాల రథంపై నుండి ప్రజలకు అభివాదాలు చేసిన ఎమ్మెల్యే, ఎంపీ అభ్యర్థులు**

**-నామినేషన్ ర్యాలీ దారి పొడవున వివిధ రూపాల్లో ఎమ్మెల్యే నానికు నీరాజనాలు పలికిన ప్రజానీకం**

**-గుడివాడలో నెలకొన్న పండగ వాతావరణం జన సునామీని తలపించిన గుడివాడ వీధులు.**

**-నామినేషన్ ర్యాలీ సూపర్ సక్సెస్ తో వైసీపీ శ్రేణుల్లో కదనోత్సాహం**

గుడివాడ, మేజర్ న్యూస్: వేలాదిమంది ప్రజానీకం, పార్టీ శ్రేణుల ఉత్సాహం, జననీరాజనాల మధ్య గుడివాడ నియోజకవర్గ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా ఎమ్మెల్యే కొడాలి నాని గురువారం నామినేషన్ దాఖలు చేశారు. తొలుత రాజేంద్రనగర్ లోని తన స్వగృహం వద్ద భార్య అనుపమ ఎమ్మెల్యే కొడాలి నానికు విజయ తిలకం దిద్ది మంగళ హారతులు ఇస్తూ నామినేషన్ ర్యాలీను ప్రారంభించారు. జై కొడాలి నాని, జై జై కొడాలి నాని నినాదాల మధ్య ఎమ్మెల్యే నామినేషన్ ర్యాలీ ప్రారంభమైంది. గుడివాడ నియోజకవర్గ వైఎస్ఆర్సిపి అభ్యర్థిగా ఎమ్మెల్యే కొడాలి నాని నామినేషన్ దాఖలు సందర్భంగా గుడివాడలో పండుగ వాతావరణం కనిపించింది. నియోజకవర్గం నలుమూలల నుంచీ పెద్ద సంఖ్యలో ప్రజలు స్వచ్ఛందంగా కదిలి వచ్చారు. భారీగా వైసీపీ శ్రేణులు, ప్రజానీకం స్వచ్ఛందంగా తరలి రావడంతో గుడివాడ వీధులు జన సునామీని తలపించాయి. రాజేందర్ నగర్ లోని తన స్వగృహం నుండి బయలుదేరిన ఎమ్మెల్యే కొడాలి నాని నామినేషన్ ర్యాలీ ఏలూరు రోడ్డు, నెహ్రూ చౌక్ సెంటర్, మార్కెట్ రోడ్డు, వాసవి చౌక్, ఓల్డ్ మున్సిపల్ కార్యాలయ సెంటర్ మీదుగా సాగిన తరువాయి 2లో..

## తూర్పులో వైసీపీ జెండా ఎగురవేయడం ఖాయం

**దేవినేని అవినాష్**

విజయవాడ, తూర్పు : వైయస్సార్ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత తూర్పు నియోజకవర్గంలోని 4వ డివిజన్ లో దాదాపు 18 కోట్ల రూపాయలు వెచ్చించి అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టడం జరిగిందని ఆ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి దేవినేని అవినాష్ తెలిపారు. గురువారం ఎన్నికల ప్రచారంలో భాగంగా 4వ డివిజన్ సి.టి.ఓ కాలనీ,అంబేద్కర్ కాలనీ,గురునానక్ కాలనీ నందు స్థానిక నాయకులతో కలసి ఇంటింటికి వెళ్లి చేసిన అభివృద్ధి చూసి రెండు ఓట్లు కూడా ఫ్యాన్ గుర్తుకు వేసి ఆశీర్వదించాలని ప్రజలను అభ్యర్థించారు. ఈ సందర్భంగా అవినాష్ మాట్లాడుతూ గడపగడపకు వెళుతుంటే వైసీపీ ప్రభుత్వ పనితీరు పట్ల ప్రజలు తమ సంతోషాన్ని వ్యక్తం చేస్తుంటే చాలా ఆనందంగా ఉందని వారందరి మద్దతు తో ఈ ఎన్నికల్లో తూర్పు నియోజకవర్గంలో వైసీపీ జెండా ఎగురవేయడం ఖాయమని అవినాష్ ధీమా వ్యక్తంచేశారు. కాలనీ పెద్దలు అడిగిన ప్రతి పనిని పూర్తి చేసిన ఘనత ప్రభుత్వనీదే అని , పార్కులు, కమ్యూనిటీ హాల్, రోడ్లు, డ్రైనేజ్‌లు తరువాయి 2లో..



## భారీ మెజారిటీతో తంగిరాల సౌమ్య గెలుస్తుంది



4లో..

(మొదటిపేజీ తరువాయి)

## జన నీరాజనాలు

నామినేషన్ ర్యాలీను చూసిన గుడివాడ ప్రజలు విజయోత్సవాన్ని తలపించిందని చెబుతున్నారు. ర్యాలీ సందర్భంగా డిజె సౌండ్లు,



డప్పుశబ్దాలు, బాణాసంచా మోతలతో గుడివాడ పట్టణం మోతెక్కిపోయింది. ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన కోయ నృత్యాలు, శక్తి వేషాలు, గర గర నృత్యాలు, కేరళ సాంప్రదాయ వాయిద్యాలు, తీన్మార్ డప్పులు విచిత్ర ప్రదర్శనలు ప్రజానీకాన్ని విశేషంగా ఆకట్టుకున్నాయి. ర్యాలీ ఆసాంతం ఎన్టీఆర్ ఫ్యాన్స్, కాపు వెలమయువత ఉత్సాహంగా బైక్ ర్యాలీ నిర్వహిస్తూ సందడి చేశారు. పార్టీ నాయకులు చింతల భాస్కరరావు, మట్టా జాన్ విక్టర్ పేయ్యల ఆదాం షేక్ బాజీలతో కలిసి ఎమ్మెల్యే కొడాలి నాని ఎన్నికల రిటర్నరింగ్ అధికారి గుడివాడ ఆర్టీవో పద్మావతికి ఎమ్మెల్యే కొడాలి నాని నామినేష్ పత్రాలు దాఖలు చేశారు. వేల సంఖ్యలో వచ్చిన వైఎస్ఆర్సిపి కుటుంబ సభ్యులకు అశేషంగా పాల్గొని విజయవంతం చేసిన ప్రజానీకానికి ఎమ్మెల్యే కొడాలి నాని హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు. గత ఎన్నికల్లో వచ్చిన 20వేల కంటే ఈసారి ఎక్కువ మెజార్టీ వస్తుందని ఎమ్మెల్యే కొడాలి నాని దీమా వ్యక్తం చేశారు. నామినేషన్ ర్యాలీలో జడ్పీ చైర్మన్ ఉప్పాల హారిక, గుడివాడ, రూరల్, నందివాడ, గుడ్లవల్లేరు, మండలాల వైసిపి అధ్యక్షులు గొర్ల శ్రీను, మట్టా జాన్



విక్టర్, పెయ్యల ఆదాం, సాయన రవి, ఎంపీపీలు గద్దె పుష్పరాణి, కొడాలి సురేష్, జడ్పిటిసిలు కందుల దుర్గా కుమారి, గొల్ల రామకృష్ణ, జిల్లా వైసీపీ యూత్ అధ్యక్షుడు మెరుగుమాల కాళీ, మార్కెట్ యార్డ్ చైర్మన్ మట్టా నాగమణి జాన్ విక్టర్, సీనియర్ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు దుక్కిపాటి శశిభూషణ్, మండలి హనుమంతురావు,పాలేటి చంటి గుడివాడ నియోజకవర్గ పరిధిలోని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు పలు గ్రామాల ప్రజా ప్రతినిధులు పార్టీ అనుబంధ కమిటీల నాయకులు ఎమ్మెల్యే కొడాలి నాని అభిమానులు వేలాదిగా వైఎస్ఆర్సిపి శ్రేణులు అశేషంగా ప్రజానీకం పాల్గొన్నారు.

## అధికారంలోకి రావడం తధ్యం

ఇన్చార్జ్ హనుమంతురావు , మాజీ కార్పొరేటర్ పైడిమాల సుభాషిని, పైడిమాల రాజు బూత్ కన్వీనర్లు కొదమల రాజు గారు, మణిబాబు, రవికిషోర్, ఆసిఫ్, భాస్కరరావు , కర్రి సునీత, బిజెపి మహిళ నాయకురాలు నాగలక్ష్మీ తోపాటు బిజెపి టిడిపి, జనసేన నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.





## తూర్పులో వైసీపీ జెండా ఎగురవేయడం ఖాయం

అని నిర్మించి అభివృద్ధి చేసామని అన్నారు. ఎమ్మెల్యే గద్దె రామ్మోహన్ షో మాస్టర్ అని తన నటనతో ప్రజలను మభ్యపెట్టి గెలుస్తున్నారు అని అన్నారు. నిన్న మా నామినేషన్ ర్యాలీ చూసిన తర్వాత టీడీపీ నాయకులు అయోమయంలో పడిపోయారని ఎద్దేవా చేశారు. గతంలో కాలనీలలోతూర్పులో వైసీపీ జెండా ఎగురవేయడం ఖాయం

### గ్రామాలు అభివృద్ధి చెందాలంటే

## వైసిపి ప్రభుత్వం రావాలి

### వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థి ఉప్పాల రాము

కృత్తివెన్ను ఏప్రిల్ 25 మేజర్ న్యూస్. గ్రామీణ ప్రాంతాలు అభివృద్ధి చెందాలంటే ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి పాలనలోనే సాధ్యమని పెడన వైసిపి ఎమ్మెల్యే అభ్యర్థి ఉప్పాల రాము అన్నారు.గురువారం మండలంలోని గరిశపూడి పంచాయతీ పరిధిలో ప్రజా దీవెన కార్యక్రమాన్ని జిల్లా పరిషత్ చైర్మన్ ఉప్పాల హారిక తో కలిసి నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైసీపీ ప్రభుత్వంలో అర్హులైన లబ్ధిదారులకు సంక్షేమ పథకాలు



అందాయని ప్రతి కుటుంబానికి మేలు జరిగితే మరల ముఖ్యమంత్రిగా జగన్మోహన్ రెడ్డిని పెడన నియోజకవర్గ వైసిపి ఎమ్మెల్యే అభ్యర్థిగా నన్ను అఖండ మెజార్టీతో గెలిపించాలని కోరారు. గడప గడపకు వెళుతూ వైసీపీ పార్టీ ని ఆదరించాలని ఇంకా ఏమైనా సమస్యలు ఉంటే త్వరలో పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో ఎంపీపీ కూనసాని గరుడ ప్రసాద్, జడ్పిటిసి మైల రత్నకుమారి, మార్కెట్ యార్డ్ చైర్మన్ కొల్లాటి గంగాధర్, ఆర్టీసీ జోనల్ చైర్మన్ పిన్నెంటి మహేష్, వైసీపీ మండల కన్వీనర్ వైదాని వెంకటరాజు, సచివాలయాల కన్వీనర్ కొక్కిలిగడ్డ బాపూజీ, స్కిల్ డెవలప్మెంట్ డైరెక్టర్ జెల్లా భూపతి, సర్పంచులు నాగిడి నాగార్జున, వైసీపీ నాయకులు కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## ఎన్డీయే కూటమి అభ్యర్థులను గెలిపిస్తేనే రాష్ట్రాభివృద్ధి సాధ్యం

**-కేశినేని జానకి లక్ష్మీ**

**-58వ డివిజన్ లో ప్రజా చైతన్య యాత్ర**

**-యాత్రలో పాల్గొన్న కేశినేని జానకి లక్ష్మీ, బొండా సుజాత**

విజయవాడ:నెత్తిన ముద్దులు పెట్టి, బుగ్గలు నిమిరి, ఒక్కఛాన్స్ అంటూ అధికారంలోకి వచ్చిన జగన్ ఆంధ్రప్రదేశ్ నెత్తిన చేయి పెట్టాడు. రాష్ట్ర సంపద తో ప్రజల సొమ్మును మింగేసి రాష్ట్రాన్ని గాలికి వదిలేసి అప్పులమయం చేశాడు.. అప్పుల ఊభిలో వున్న రాష్ట్రం బయటపడి రాష్ట్రాభివృద్ధి సాధించాలంటే ఎన్డీయే కూటమి అధికారంలోకి రావాలి..అందుకోసం ప్రజలందరూ ఎన్డీయే అభ్యర్థుల్ని గెలిపించాలని కేశినేని జానకి లక్ష్మీ అన్నారు. ఎన్డీయే అభ్యర్థులైన టిడిపి విజయవాడ పార్లమెంట్ అభ్యర్థి కేశినేని శివనాథ్, సెంట్రల్ నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి బొండా ఉమామహేశ్వరరావు విజయాన్ని కాంక్షిస్తూ వారి సతీమణులు కేశినేని జానకి లక్ష్మీ, బోండా సుజాత కలిసి గురువారం 58వ డివిజన్ లోని కృష్ణ హెూటల్ సెంటర్ నుంచి ప్రజా చైతన్య యాత్ర చేపట్టారు. ఈ ప్రజా చైతన్య యాత్ర కె.ఎల్ రావు రోడ్, శివాలయం రోడ్ , తిలక్ రోడ్ , షాదీఖాన రోడ్, పి అండ్ టి కాలనీ మీదుగా వివేకానంద స్కూల్ ఎదురు రోడ్ వరకు సాగింది. ఇంటింటికి వెళ్లి టిడిపి సూపర్ సిక్స్ పథకాల కరపత్రాలు పంపిణీ చేస్తూ... ఎన్డీయే కూటమి అధికారంలోకి రాగానే ముఖ్యమంత్రిగా చంద్రబాబు అమలు చేయబోయే సంక్షేమ పథకాలు, చేపట్టబోయే అభివృద్ధి కార్యక్రమాలు వివరించారు.

ఈ సందర్భంగా జానకి లక్ష్మి మాట్లాడుతూ మట్టి నుంచి మద్యం వరకు అన్నింట్లో అవినీతికి పాల్పడుతూ వైసిపి ప్రభుత్వం రాష్ట్రాన్ని ఏవిధంగా అప్పుల పాలు చేసిందో తెలియపర్చారు. జగన్ పాలనలో రాష్ట్రం అన్ని విధాల నాశనమైందని.., రాష్ట్రాన్ని తిరిగి గాడిలో పెట్టాలంటే చంద్రబాబును ముఖ్యమంత్రిగా అసెంబ్లీకి పంపించాలన్నారు. కనుక ఎన్డీయే అభ్యర్థులైన కేశినేని శివనాథ్ కు, బొండా ఉమామహేశ్వరరావు కి సైకిల్ గుర్తు పై ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు.



ఈ కార్యక్రమంలో డివిజన్ మాజీ కార్పొరేటర్ పిరియా జగదాంబ, ఇంచార్జ్ పిరియా సోమేశ్వరరావు, పార్టీ అధ్యక్షుడు అలా రామారావు , ప్రధాన కార్యదర్శి మొహమ్మద్ గౌస్, పార్టీ నాయకులు అమర్ నాథ్ గౌడ్, కూర్మపు దుర్గారావు, యాదగిరి, సుల్తానా, దాసరి ఉదయశ్రీ, గోగుల పవన్ , ముప్పసాని వెంకటేశ్వరరావు, బెజవాడ తిరుపతి, కొరాడా అప్పలనాయుడు , ఏలేశ్వరరావు చౌదరి, జనసేన పాల రజనీ తోపాటు టిడిపి,జనసేన, బిజెపి నాయకులు కార్యకర్తలుపాల్గొన్నారు.



## మరొకసారి ఎమ్మెల్యేగా గెలిపించండి-మొండితోక

### హారతులు పూలవర్షంతో మోడల్ కాలనీవాసులు బ్రహ్మరథం

కంచికచర్ల ఏప్రిల్ 25 మేజర్ న్యూస్ గురువారం నందిగామ నియోజకవర్గ ఎమ్మెల్యే డాక్టర్ మొండితోక జగన్ మోహన్ రావు స్థానిక మోడల్ కాలనీలో ఎన్నికల ప్రచారం చేశారు.జగనన్న ప్రభుత్వం ఇస్తున్న సంక్షేమ పథకాలు తాము చేసిన అభివృద్ధి గురించి వివరించారు.మీకు అభివృద్ధి సంక్షేమ పథకాలు అందాయంటేనే మాకు మరో అవకాశం ఇవ్వాలని కోరారు. కాలనీ వాసులు మొండితోకకు బ్రహ్మరథం పట్టారు. హారతులు పూలవర్షంతో జగన్ మోహన్ రావుకు ఆహ్వానం పలికారు. ఫ్యాన్ గుర్తు కు ఓటు వేసి నన్ను జగనన్న ను గెలిపించాలని ఆయన అభ్యర్థించారు.

### బందరు పోర్టు పేరుతో టిడిపి ప్రభుత్వం మచిలీపట్నం మండలం లోని

# 34 గ్రామాలు లేకుండా చేయాలనుకొన్నారు

ఫోటోరైటప్: 25ఎంటిఎం3,4

**పేర్ని కృష్ణమూర్తి (కిట్టు)**

మచిలీపట్నం, మేజర్‌న్యూస్ : గత తెలుగుదేశం ప్రభుత్వం బందరు పోర్టు పేరుతో మండలంలోని 34 గ్రామాలు లేకుండా మింగేయాలని చూసిందని అలాగే, పరిశ్రమల పేరుతో లక్షా ఐదు వేల ఎకరాలు భూములు అమ్ముకోవడానికి కుట్ర చేశారనే విషయం ఈ ప్రాంత రైతులు ఎన్నడూ మరువరాదని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ



మచిలీపట్నం ఎమ్మెల్యే అభ్యర్థి పేర్ని కృష్ణమూర్తి (కిట్టు) గుర్తు చేశారు. గురువారం ఉదయం ఆయన మచిలీపట్నం మండలం శిరివెళ్లపాలెం గ్రామంలో గడప గడపకు మన సంక్షేమం ప్రచార కార్యక్రమంలో ఉత్సాహంగా పాల్గొని, జగనన్న ప్రభుత్వం చేసిన అభివృద్ధి గూర్చి వివరిస్తూ స్థానిక ప్రజలతో కలిసి ఆప్యాయంగా మమేకమయ్యారు. తమ ప్రాంతానికి వచ్చిన యువ నాయకుడు పేర్ని కృష్ణమూర్తి (కిట్టు)కు స్థానికుల నుంచి అపూర్వ స్వాగతం లభించింది. ఈ సందర్భంగా పేర్ని కృష్ణమూర్తి (కిట్టు) గ్రామస్థులతో మాట్లాడుతూ జగనన్న ప్రభుత్వం మచిలీపట్నం పోర్టు నిర్మాణానికి మొదటి దశలో రూ.5,253 కోట్లు వ్యయంతో ప్రభుత్వానికి చెందిన 1,730 ఎకరాల



భూమిలో మొదటి దశ పనులు ప్రభుత్వ, ప్రైవేటు భాగస్వామ్యంతో నిర్మాణ పనులు ప్రారంభమై గత 11 నెలలుగా నిర్విరామంగా రేయంబగళ్లు మొదటి బెర్తు పనులు కొనసాగుతున్నాయన్నారు. అయితే ఎంతో సారవంతమైన భూమిపై వాటి తెలుగుదేశ ప్రభుత్వం కన్ను వేసిందన్నారు. తాజా కూరగాయలు, ఆకుకూరలు పండే ఆ భూములను లాక్కునే ప్రయత్నం చేశారన్నారు. ఇది గమనించిన నాటి రైతులు తమ ప్రాంతంలోనే భూమి లేని కూలీలుగా మర్చొద్దని, తమకు చెందిన భూములను తీసుకోవాలనే యోచనను విరమించుకోవాలని బాదిత రైతులు ఆనాడు మంత్రులు దేవినేని ఉమా మహేశ్వరరావు, కొల్లు రవీంద్రల ఎదుట కాళ్లావేళ్లా ప్రాధేయపడ్డారని ఈ సందర్భంగా పేర్ని కృష్ణమూర్తి (కిట్టు) గుర్తు చేశారు. దేశంలో ఎక్కడా లేని విధంగా పోర్టు నిర్మాణ సంస్థ నవయుగ కంపెనీకి 5 వేల ఎకరాలకు పైగా భూమిని కేటాయించటం ఎంతో దారుణమన్నారు. సముద్ర ముఖద్వారంలో ఉన్న ప్రభుత్వ భూములను ఏమాత్రం పట్టించుకోకుండా దానికి వ్యతిరేక దిశలో ఉన్న రైతుల ప్రైవేట్ భూములు కేటాయించాలని కోరిన ఆనాటి నేతల దుర్మార్గ నైజం, చేసిన కీడు ఇక్కడ రైతులు నిత్యం గుర్తు చేసుకోవాలన్నారు. ఆనాడు వైఎస్సార్ సీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి పేర్ని నాని తొలుత స్పందించారని, భూసేకరణ పేరుతో జరిగే అక్షమాలను గ్రామస్తులకు వివరించేందుకే పాదయాత్రను చేపట్టి రైతులకు అండగా నిలిచారన్నారు. రైతు పక్షాన నిలబడి భూసమీకరణపై ఉద్యమాన్ని ఉధృతం చేసి పాతరెడ్డిపాలెం, ఓడరేవుపాలెం, సిరివెళ్లపాలెం, మంగినపూడి, తపసినిపూడి కొత్తపూడి పొట్లపాలెం, పోతిరెడ్డిపాలెం, మేకవానిపాలెం, చినకరగ్రహారం, పెదకరగ్రహారం గ్రామం వరకు కాళ్లు బొబ్బలెక్కిన విడవకుండా పేర్ని నాని వందలాదిమంది రైతులతో పాదయాత్ర విజయవంతంగా కొనసాగించారని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ మచిలీపట్నం నియోజవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి పేర్ని కృష్ణమూర్తి (కిట్టు) నాటి రోజులను గుర్తు చేశారు. ఈ ప్రచార కార్యక్రమంలో పలు గ్రామాల ప్రజా ప్రతినిధులు, సర్పంచులు, కార్పొరేటర్లు, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## దేవినేని అవినాష్ కుటుంబ సభ్యులు ప్రచారం

విజయవాడ, తూర్పు : గురువారం నాడు ఎన్నికల ప్రచారంలో భాగంగా తూర్పు నియోజకవర్గ వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థి దేవినేని అవినాష్ కుటుంబ సభ్యులు నియోజకవర్గ పరిధిలోని 8వ డివిజన్, కంచుకోట వారి స్ట్రీట్ ప్రాంతాలలో దేవినేని సుధీర ,కేశినేని హైమ,9వ డివిజన్,చెన్నుపాటి రామకోటయ్య స్ట్రీట్,వల్లూరు కేశవరావు స్ట్రీట్,సీతారామ నగర్ ప్రాంతాలలో దేవినేని క్రాంతి వై.యస్.ఆర్.కాంగ్రెస్ పార్టీ శ్రేణులతో కలిసి గడప గడపకు తిరిగి ఎన్నికల ప్రచారం చేసుకొంటూ ఫ్యాన్ గుర్తుకు రెండ్లు ఓట్లు వేయాలని ప్రజలను అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో 8,9 డివిజన్ ఇంచార్జి లు యలమంచిలి జయ ప్రకాష్, వల్లూరు ఈశ్వర ప్రసాద్ మరియు డివిజన్ అధ్యక్షులు,వైసీపీ ముఖ్య నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.



### పోస్టల్ బ్యాలెట్ కొరకు ఫారం-12

# ఈనెల 26 తేదీలోగా అందజేయాలి

మచిలీపట్నం, మేజర్‌న్యూస్ : ప్రభుత్వ ఉద్యోగుల్లో ఎన్నికల విధులకు హాజరయ్యే వారు పోస్టల్ బ్యాలెట్ కొరకు ఫారం -12 ఈనెల 26 తేదీలోగా వారు పని చేస్తున్న నియోజక వర్గ ఎన్నికల రిటర్నింగ్ అధికారి కార్యాలయం నందు అందజేయవలసి ఉంటుందని జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. అదేరోజు సంబంధిత రిటర్నింగ్ అధికారులు వారికి వచ్చిన దరఖాస్తులను అనెగ్జర్ -4 నందు నిర్దేశించిన విధంగా జాబితాలతో కూడిన డేటా బేస్ సిద్ధం చేయవలసి ఉంటుందని తెలిపారు. అనివార్య కారణాలవల్ల ఇతర జిల్లాల్లో ఓటు హక్కు కలిగి ఉన్న వారు కూడా వారి ఫామ్ -12 ను కూడా వారు పనిచేస్తున్న నియోజకవర్గం లో 26 తేదీలోగా అందించవలిసి ఉంటుంది. వారి వివరాలను జిల్లాల వారీగా రిటర్నింగ్ అధికారులు, ఈనెల 27 తేదీన జాబితాలు సిద్ధం చేసి, జిల్లా కలెక్టర్ వారి కార్యాలయమునకు పంపవలెనని, 28వ తేదీన వెలగపూడి సచివాలయం లో కేంద్రీయ మార్పిడి పద్దతి లో జిల్లాల మధ్య ఫస్ట్ ఎక్ఛేంజ్ ఆఫ్ ఫామ్- 12 నిర్వహిస్తారన్నారు. ఈనెల 29వ తేదీన నామినేషన్ ల ఉపసంహరణ ప్రక్రియ ముగిసిన తర్వాత సర్వీస్ ఓటర్లకు వ- ్రాశీర్ఘ్రీ దీ్ఘ్రీశ్రీశీ ను ఈ.టి.పి.బి.ఎంస్. సాఫ్ట్ వేర్ ద్వారా బదిలీ ప్రక్రియ జరుగుతుందన్నారు. ఈనెల 29వ తేదీ నుండి మే 2వ తేదీ వరకు పోస్టల్ బ్యాలెట్లు ముద్రణ మరియు సంబందిత నియోజకవర్గాలకు సరఫరా చేయవలసి ఉంటుందన్నారు. ఈనెల 30వ తేదీన పోస్టల్ బ్యాలెట్ ఓటింగ్ కొరకు, అన్ని నియోజకవర్గాలలో రిటర్నింగ్ అధికారులు ఫెసిలిటేషన్ సెంటర్స్ ఏర్పాటుకు నోటిఫికేషన్ జారీ చేస్తారన్నారు. మే నెల 1వ తేదీ 2వ తేదీలలో అంతర జిల్లా పోస్టల్ బ్యాలెట్ లను సిద్ధం తీసుకోవాలన్నారు. మే నెల 2వ తేదీ పిడి ఓటర్ల డేటాబేస్ ను ని ర్ధా రి ం చ డ ం జరుగుతుందన్నారు. మే నెల 2వ తేదీ నుండి నుంచి 6వ తేదీ వరకు మరియు 7వ తేదీ నుంచి 8వ తేదీ వరకు రెండు విడతలుగా హెూమ్ ఓటింగ్ టీమ్స్ హెూమ్ ఓటింగ్ ప్రక్రియను పూర్తి చేయాలన్నారు. మే నెల 3వ తేదీన పోల్ కానీ పోస్టల్ బ్యాలెట్ లను కేంద్రీయ మార్పిడి పద్దతి లో సెకండ్ ఎక్ఛేంజ్ ఆఫ్ పోస్టల్ బ్యాలెట్ లను వెలగపూడి సచివాలయము నందు జిల్లాల మధ్య మార్పు చేసుకుంటారన్నారు. మే నెల 4వ తేదీన పిఓలు, ఏపీవోలు, ఓపివోలు, మైక్రో అబ్జర్వర్లకు పోస్టల్ బ్యాలెట్ ఓటింగ్ కొరకు ఫెసిలిటేషన్ సెంటర్ ఆయా నియోజకవర్గ హెడ్ క్వార్టర్స్ లో ఏర్పాటు



చేయడం జరుగుతుందన్నారు. ఫెసిలిటేషన్ సెంటర్ వివరాలను సంబందిత రిటర్నింగ్ అధికారులు పత్రికా ప్రకటన ద్వారా తెలియచేస్తారని తెలిపారు. మే 5వ తేదీన పోలీసు సిబ్బంది అధికారులకు, అత్యవసర సేవలు కింద గుర్తించిన వివిధ శాఖల ఉద్యోగులకు, డ్రైవర్లు వీడియో గ్రాఫర్లు ప్రైవేట్ పర్సన్స్ కొరకు పోస్టల్ బ్యాలెట్ ఓటింగ్ కొరకు ప్రత్యేకంగా ఫెసిలిటేషన్ సెంటర్లు ఆయా నియోజకవర్గ హెడ్ క్వార్టర్ నందు రిటర్నింగ్ అధికారులు ఏర్పాటు చేస్తారన్నారు. ఇంకా పోస్టల్ బ్యాలెట్ ఉపయోగించుకోని, ఓటర్లు ఎవరైనా ఉంటే 6వ తేదీ కూడా ఫెసిలిటేషన్ సెంటర్లు నిర్వహిస్తారన్నారు. మే 6వ తేదీన ఇతర జిల్లాల ఓటర్ల పోస్టల్ బ్యాలెట్ ఓటింగ్ కొరకు జిల్లా కేంద్రంలో ఫెసిలిటేషన్ సెంటర్ ఏర్పాటు చేస్తారన్నారు. అదేరోజు ఎన్నిక ప్రక్రియ ముగిసిన తర్వాత ఇతర జిల్లాల పోలైన పోస్టల్ బ్యాలెట్ లను వేరుపరచి సిద్ధం చేసుకుంటారన్నారు. మే నెల 10వ తేదీన, పోలైన పోస్టల్ బ్యాలెట్లు మరియు ఉపయోగించని పోస్టల్ బ్యాలెట్ ల పత్రాలను కేంద్రీయ మార్పిడి పద్దతి లో జిల్లాల మధ్య థర్డ్ ఎక్ఛేంజ్ ఆఫ్ పోస్టల్ బ్యాలెట్ లను వెలగపూడి సచివాలయము నందు మార్పు చేసుకుంటారన్నారు. మే నెల 11వ తేదీన ఓటర్ల జాబితా మార్కుడు కాపీ నిర్ధారించి సిద్ధం చేసుకోవడం జరుగుతుందన్నారు.

## కాట్రగడ్డ విష్ణు.భారీ ర్యాలీగా నామినేషన్



మచిలీపట్నం, మేజర్‌న్యూస్ : కృష్ణాజిల్లా పెడన నియోజకవర్గ యుగ తులసి పార్టీ నుండి పోటీ చేస్తున్న అభ్యర్థి కాట్రగడ్డ విష్ణు.భారీ ర్యాలీగా నామినేషన్ వేశారు. ఈ సందర్భంగా విష్ణు మాట్లాడుతు పెడన నియోజకవర్గం లో చాలా సమస్యలు ఉన్నాయని, నన్ను గెలిపిస్తే ప్రజలు కు అందుబాటులో ఉంటూ నియోజకవర్గం లో సమస్యలు పరిష్కారం కు కృషి చేస్తానని కాట్రగడ్డ విష్ణు తెలిపారు.

### రానున్న ఎన్నికల్లో కూటమి అభ్యర్థుల విజయానికి

## బీసీలంతా కలిసికట్టుగా కృషి చేయాలి

**బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు కేశన శంకరరావు**

మచిలీపట్నం, మేజర్‌న్యూస్ : రానున్న ఎన్నికల్లో కూటమి అభ్యర్థుల విజయానికి బీసీలంతా కలిసికట్టుగా కృషి చేయాలని ఆంధ్రప్రదేశ్ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు కేశన శంకరరావు పిలుపునిచ్చారు. కృష్ణా జిల్లా అధ్యక్షులు కె వి వి సత్య నారాయణ అధ్యక్షతన ఈశ్వర్ రెసిడెన్సీ లో ఈ



సమావేశం నిర్వహించారు. కృష్ణా జిల్లా హెడ్ క్వార్టర్ మచిలీపట్నం లో జరిగిన ఈ సమావేశంలో పార్లమెంటు అభ్యర్థి వల్లభనేని బాలశౌరి, స్థానిక మచిలీపట్నం అభ్యర్థి కొల్లు రవీంద్ర కి, పార్లమెంటు పరిధి లో గల అసెంబ్లీ నియోజక వర్గం ఎమ్మెల్యే అభ్యర్థులకు మా పూర్తి మద్దతు ఉంటుందని అంతే కాకుండా వారి ఎన్నికల ప్రచారంలో కూడా పాల్గొంటామని తెలిపారు. మచిలీపట్నంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాట్లాడిన ఆయన గడిచిన ఐదేళ్ల జగన్ పాలనలో ఎంతో మంది బీసీలపై దాడులు జరిగాయన్నాయన్నారు. బీసీల సంక్షేమం, అభివృద్ధిని వైసీపీ ప్రభుత్వం విస్మరించిందన్నారు. కూటమి అభ్యర్థులను గెలిపించుకోకపోతే భవిష్యత్తులో బీసీలకు సరైన గుర్తింపు,ఆదరణ లభించదన్నారు.

ఈ సమావేశంలో రాష్ట్ర యువజన అధ్యక్షులు కుమ్మర క్రాంతి కుమార్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అన్నవరపు నాగమల్లేశ్వరరావు, రాష్ట్ర బీసీ నాయకులు అందే జగదీష్, రాష్ట్ర కార్యదర్శి షేక్ మౌలాలి, కృష్ణా జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ కాగిత శంకర సాంబ శివ రావు, టి.రాజ్యలక్ష్మి, ఎన్. వాణి, ఉమా, లతీఫన్, పద్మావతి, రాగి చంద్రశేఖర్, పరసా సురేష్, కోన శ్రీనివాస్, వీరంకి రాము, పెద్దిబోయన నాగరాజు, రామలింగేశ్వర్రావు, గంపల సురేష్, విశ్వబాహమణ సంఘం బ్రాహ్మజి, నాయ బాహమణ సంఘ చిన్న, అయ్యప్ప, దుర్గారావు, వీరంకి ప్రసాద్, దుంపల వెంకటేశ్వర్లు, బొల్లు సతీష్, కాగిత కిషోర్, అజీమ్, ఫిరోజ్, గౌస్, జాని, పెద్ద ఎత్తున బీసీ నాయకులు,తదితరులు పాల్గొన్నారు.

### టిడిపి కార్యకర్త రమేష్ దశ దిన కార్యక్రమంలో పాల్గొన్న

## కేశినేని శివనాథ్

గంపలగూడెం : గంపలగూడెం మండలం సొ బ్బాల గ్రామానికి చెందిన తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకుడు ఉన్నం రమేష్ దశ దిన కార్యక్రమంలో టి.డి.పి ఎంపీ అభ్యర్థి కేశినేని శివనాథ్, తిరువూరు టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి కొలిక్కిపోడి శ్రీనివాసరావు తో కలిసి గురువారం పాల్గొన్నారు. అనారోగ్య కారణంగా ఈనెల 14వ తేదీన రమేష్ మరణించారు. ఉన్నం రమేష్ కుటుంబ సభ్యులను కేశినేని శివనాథ్ పరామర్శించి వారికి తన ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. వారి కుటుంబానికి అండ గా ఉంటానని భరోసా ఇచ్చారు.

ఈ కార్యక్రమంలో గంపలగూడెం పార్టీ అధ్యక్షుడు వీరా రెడ్డి, తెలుగుదేశం సీనియర్ నాయకులు శావల దేవదత్తు, తిరువూరు టౌన్ పార్టీ అధ్యక్షుడు బొమ్మసాని ఉమా మహేష్, తాళ్ల రామారావు, తిరువూరు రూరల్ మండల పార్టీ అధ్యక్షుడు వెంకట నర్సిరెడ్డి లతో పాటు స్థానిక టిడిపి బిజెపి జనసేన కార్యకర్తలు నాయకులు పాల్గొన్నారు.



# ఎసి రూమ్ లో కూర్చొనే వ్యక్తికి ఏమి తెలుసు ప్రజల స్పందన

**-టిడిపి ఎంపి అభ్యర్ధి కేశినేని శివనాథ్**
**-నందిగామ నియోజకవర్గంలో ఇంటింటికి ఎన్నికల ప్రచారం**
**-కేశినేని శివనాథ్ తో కలిసి తంగిరాల సౌమ్య ప్రచారం**
**-9వ వార్డ్ లో ప్రచారానికి అపూర్వ స్పందన**
**-మీడియా సమావేశంలో నాని పై విమర్శనాస్త్రాలు**
**-అవినీతి అధికారులపై ఎన్నికల కమిషన్ కి ఫిర్యాదు**
**-నందిగామ అవినీతి అధికారులకి శివనాథ్ హెచ్చరిక**

నందిగామ: ఎన్నికల నోటిఫికేషన్ వచ్చిన తర్వాత నందిగామ ప్రజల్లో మార్పు మొదలైంది. జగన్ అరాచక పాలనకు విసిగిపోయి వైసిపి నాయకులు ఆ పార్టీ వీడి టిడిపికి వస్తున్నారు. చంద్రబాబు నాయకత్వంలోనే రాష్ట్ర భవిష్యత్తు తో పాటు యువత భవిత బాగుంటుందని ప్రజలు నమ్ముతున్నారని టిడిపి విజయవాడ పార్లమెంట్ అభ్యర్థి కేశినేని శివనాథ్ (చిన్ని) అన్నారు. నందిగామ పట్టణం 9వ వార్డ్ ముక్కపాటి నగర్ లో కేశినేని శివనాథ్ , నందిగామ టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి తంగిరాల సౌమ్య తో కలిసి గురువారం ఇంటింటికి ఎన్నికల ప్రచార కార్యక్రమం నిర్వహించారు. 9వ వార్డ్ వైసిపి నాయకులకి మంచి పట్టు వుండేది. అయితే ఈ వార్డ్ లోని వైసిపి నాయకులు , కార్యకర్తలు ఎన్నికల నోటిఫికేషన్ వచ్చిన తర్వాత ఆ పార్టీ వీడి...తెలుగుదేశం పార్టీలోకి చేరారు. వారిలో మరింత ఉత్సాహం నింపేందుకు ముక్కపాటి నగర్ లో కేశినేని శివనాథ్ ఎన్నికల ప్రచారంలో పాల్గొన్నారు.

ఇంటింటికి వెళ్లి టిడిపి సూపర్ సిక్స్ పథకాల కరపత్రాలు పంపిణీ చేశారు. చంద్రబాబు అధికారంలోకి రాగానే అమలు చేయబోయే పథకాల గురించి వివరించారు. రెండు ఓట్లు



సైకిల్ గుర్తు పై వేసి తంగిరాల సౌమ్యను, ఎంపి తనని భారీ మెజార్టీతో గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా కేశినేని శివనాథ్ మాట్లాడుతూ నందిగామలో భారీ మోజార్టీతో గెలవబోతున్నామని చెప్పారు. అలాగే ఎన్టీఆర్ జిల్లాలో ఏడు నియోజకవర్గాలు భారీ అత్యధిక కైవసం చేసుకోబోతున్నట్లు చెప్పారు. ప్రచారాలకు రాకుండా..ఎసి రూమ్ లో కూర్చొని మాట్లాడే వాళ్లకి ప్రజల స్పందన ...ప్రజల తీర్పు ఎలా వుండబోతుందో అర్ధం కాకుండా వుంది. అందుకే వారు ఇష్టం వచ్చినట్లు మాట్లాడుతున్నారని ఎద్దేవా చేశారు. ఎన్నికల ఫలితాల తర్వాత ఎన్డీయే కూటమి కార్యాలయాలు కళకళలాడుతుంటాయని, వారి ఆఫీస్ లకే తాళాలు పడతాయని చెప్పారు. కుటంబంలోని మహిళలపై కేసులుపెట్టే దౌర్భగ్య స్థితిలోఆ వ్యక్తి వున్నాడని ఆగ్రహం వ్యక్తం చేశారు. అలాగే నందిగామలో జగన్ కి తొత్తులుగా పనిచేస్తున్న ప్రభుత్వ అధికారులపై ఎన్నికల కమిషన్ కి ఫిర్యాదు చేస్తామని,,వారందరూ నిష్పాక్షపాతంగా వ్యహరించాలని సూచించారు.

ఈ కార్యక్రమంలో టౌన్ పార్టీ ప్రెసిడెంట్ ఏచూరి రాము, ప్రధానకార్యదర్శి కాశర్ల లక్ష్మీనారాయణ, కౌన్సిలర్ శాఖమూరి స్వర్ణలత, నియోజకవర్గ అబర్జర్వర్ కనపర్తి శ్రీనివాసరావు, 9వ వార్డ్ ఇన్ చార్జ్ విజయమ్మ, పార్టీ ప్రెసిడెంట్ పందెం బుచ్చిబాబు,బిసి సెల్ నాయకులు వీసం జగదీష్, ప్రవీణ్, సన్నీ, శ్రీనివాస చారి, జనసేన నాయకులు



తాటిశివకృష్ణ, కౌన్సిలర్ తాటి కృష్ణ, జనసేనపార్టీ కంచికచర్ల మండలపార్టీ అధ్యక్షుడు నాయని సతీష్, జనసేన టౌన్ ఉపాధ్యక్షులు కొమ్మవరపు స్వామి, కర్రి హనుమంతురావు, బిజెపి నాయకులు సీతారామయ్య, జిల్లా కిసాన్ మోర్చా ప్రధాన కార్యదర్శి రావూరి రమేష్, జిల్లా కిసాన్ మోర్చా కోశాధికారి రాఘవ బాబు, మైనార్టీమోర్చా నాయకులు సుభానీ లతో పాటు టిడిపి, జనసేన, బిజెపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# భారీ మెజారిటీతో తంగిరాల సౌమ్య గెలుస్తుంది

విజయవాడ పార్లమెంట్ ఎన్డీఏ కూటమి అభ్యర్థి కేశినేని శివనాథ్ (చిన్ని)

నందిగామ, ఏప్రిల్ 25, మేజర్ న్యూస్:ఉమ్మడి అభ్యర్థులను గెలిపిస్తేనే రాష్ట్రాభివృద్ధి సాధ్యమని టీడీపీ విజయవాడ పార్లమెంటు కూటమి ఉమ్మడి అభ్యర్థి కేశినేని శివనాథ్ (నాని) పేర్కొన్నారు. గురువారం నందిగామ పట్టణం ముక్కపాటి నగర్ లో కూటమి ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య, ఎంపీ అభ్యర్థి



శివనాథ్ (చిన్ని) ను అత్యధిక మెజారిటీతో గెలిపించాలని ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు ప్రతి ఇంటికి తిరిగి కరప త్రాలను పంచుతూ టీడీపీ సూపర్ సిక్స్ పథకాలను వివరిస్తూ ప్రచారం చేశారు. చిన్ని



మాట్లాడుతూ 9వ వార్డులో ప్రజలు చూపించే ఆదరణ వస్తుంటే భారీ మెజారిటీరి ఈ వార్డు నుంచి రాబోతుందని, గత పది రోజుల నుంచి చూస్తుంటే ఎప్పుడెప్పుడు తెలుగుదేశంలో చేరుదామని వైసిపి నాయకులు ఎదురు చూస్తున్నారన్నారు. నందిగామ నియోజకవర్గం లో కూడా అధికార పార్టీతో ఏకపక్షంగా వ్యవహరిస్తున్న అధికారులు వైఖరి మార్చుకోకపోతే ఎలక్షన్ కమిషన్ కు ఫిర్యాదు చేస్తామన్నారు. మంచి అధికారుల ఆధ్వర్యంలో నిష్పక్షపాతంగా ఎన్నికలు జరుగుతాయన్నారు. వైకాపా ఎంపీ అభ్యర్థి కేశినేని



నానికి అసలు ఎన్నికల ప్రచారం చేసుకోవటమే రాదని, ఏసీ గదుల్లో కూర్చుంటారు, నానికి ప్రజల స్పందన తెలియదు. మొదట్లో తెలుగుదేశం 60 శాతం ఖాళీ అయిద్ది అన్నారు. తర్వాత 20 శాతం అన్నారు. ఆ తర్వాత బ్యాలెట్ పత్రాలు చూస్తే తెలుస్తుంది అన్నారు. ఇప్పుడు ఓటమి భయంతో మాట్లాడుతున్నారు. చివరికి ఇష్టానుసారం మాట్లాడుతున్నారు. చివరికి సొంత చెల్లెలు పైన ఎన్నికల కమిషన్ కు తప్పుడు ఫిర్యాదులు చేస్తున్నారు. ఆడవారి మీద తప్పుడు కేసులు పెడుతున్నారంటే ఏ దౌర్భాగ్య పరిస్థితిలో ఉన్నాడో తెలుసుకోవాలి. కుటుంబ సభ్యుల పైన తప్పుడు ఫిర్యాదులు చేస్తూ కేసులు పెట్టిస్తున్నారు. ఇప్పటివరకు వైకాపా నాయకుల దౌర్జన్యాలకు భయపడి మౌనంగా ఉన్నారని, ఇప్పుడు అంతా బయటకు వస్తున్నారన్నారు. నందిగామలో తంగిరాల సౌమ్య భారీ మెజార్టీతో విజయం సాధిస్తుందని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో వివిధ హోదాలలో ఉన్న కూటమి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## సుబాబుల్ రైతులను అగ్నిప్రమాదం నిండా ముంచింది

**తంగిరాల సౌమ్య**

నందిగామ, ఏప్రిల్ 25, మేజర్ న్యూస్:వెల్లంకి వద్ద బుధవారం జరిగిన అగ్ని ప్రమాదంలో భారీ ఆస్తి నష్టం సంభ వించింది. వెల్లంకి – గోకరాజుపల్లి మధ్య సుబాబుల్ చేలకు అంటుకున్న మంటలు చుట్టుపక్కల తోటలకు వ్యాపించడంతో సుమారు 250 పైగా ఎకరాల్లోని సుబాబుల్ అగ్నికి ఆహుతై రైతులు లబోదిబోమన్నారు. విషయం తెలుసుకున్న కూటమి ఉమ్మడి అభ్యర్థి శ్రీమతి తంగిరాల సౌమ్య ఘటనపై విచారం వ్యక్తం చేశారు. కోట్ల రూపాయల పంట భుగ్గిపాలు కావడంతో రైతుల బాధలు వర్ణనాతీతమన్నారు. అగ్నిమాపక శాఖ అధికారులకు సమాచారం ఇచ్చినప్పటికీ, సకాలం లో స్పందించని అధికారుల తీరుపై మరియు



అగ్నిమాపక శకటం అందుబాటులో లేదని చెప్పిన విధానంపై ఆమె ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆదుకోకుంటే ఆత్మహత్యలే శరణ్యముంటున్న రైతులను నష్టపరిహారం అందించి ఆదుకోవాలని తంగిరాల సౌమ్య డిమాండ్ చేశారు.

## వసంత నాగేశ్వరరావును కలిసిన కేశినేని శివనాథ్

ఐతవరం: నందిగామ మండలం ఐతవరం గ్రామంలో మాజీ మంత్రి వసంతనాగేశ్వరరావును టిడిపి విజయవాడ అభ్యర్థి కేశినేని శివనాథ్ ఆయన స్వగృహంలో మర్యాద పూర్వకంగా గురువారం కలిశారు. ఈసందర్భంగా కంచల, ఐతవరం తెలుగుదేశం పార్టీ ముఖ్య నాయకులను, యాక్టివ్ గా



పనిచేస్తున్న కార్యకర్తలను కేశినేని శివనాథ్ కు పరిచయం చేశారు. అనంతరం ఎన్టీఆర్ జిల్లా పార్లమెంట్ నియోజకవర్గంలో ఎన్డీయే కూటమి అభ్యర్థుల ఎన్నికల ప్రచార కార్యక్రమ వివరాలను వసంత నాగేశ్వరరావు, శివనాథ్ ను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఐతవరం గ్రామ పార్టీ సెక్రటరీ మువ్వ పూర్ణ చంద్రరావు భార్య ఇటీవల మరణించిందన్న సంగతి తెలిసి...వారి కుటుంబాన్ని కేశినేని శివనాథ్ వెళ్లి పరామర్శించి తన ప్రగాఢ సానుభూతి తెలియపర్చారు. . ఈ కార్యక్రమంలో మండలపార్టీ అధ్యక్షుడు వీరంకి వీరాస్వామితో పాటు కంచల,ఐతవరం గ్రామ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## అట్టహాసంగా వైసిపి అభ్యర్ధిగా వల్లభనేని వంశీ నామినేషన్

గన్నవరం, ఏప్రిల్ 25, మేజర్ న్యూస్ . గురువారం గన్నవరం నియజకవర్గం వైసిపి అభ్యర్ధిగా వల్లభనేని వంశీమోహన్ నామినేషన్ దాఖలు చేసారు. ముందుగా ఉదయం ఇంటిదగ్గర నుండి 8.30 గంటలకు బయలుదేరి దావజీగూడెం మీదుగ పామర్తి నగర్ అక్కడినుండి వైసిపి కార్యాలయం వద్దకు భారీ బైక్ ర్యాలీ మధ్య, బైకులు, కార్లు, మ్యాజిక్ లతో 5 కిలోమిటర్ల మేర దారి పొడవున భారీ జన సంద్రోహంతో గన్నవరం ఎన్నికల రిటర్నింగ్ అధికారి కి నామినేషన్ పత్రాన్ని వంశీమోహన్ దంపతులు అందించారు. ఈ సందర్భంగా వంశీ మాట్లాడుతూ నామినేషన్ కార్యక్రమానికి వచ్చిన జనసంద్రోహ%శీ%, వాళ్ళు చూపించే ప్రేమ, అభిమానాలు, చూస్తుంటే గెలుపు సునాయసం అనిపిస్తుంది అని, కానీ పోరాటం అంతా 2019లో వచ్చిన మేజరిటీని దాటి చేరుకునే ప్రయత్నం మాత్రమే అని గన్నవరం సీటు భారీ మెజారిటీతో గెలుపొంది జగనన్నకు గిఫ్ట్ గా ఇస్తాం అని అన్నారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్ సీపీ నాయకులు డా.శివ భరత్ రెడ్డి, ఉంగుటూరు జడ్ పి టీ సి సభ్యురాలు డా. సీత రామ లక్ష్మీ ,ఎంపిపి అనగాని రవి , తోట వెంకయ్య, పడమట సురేష్ అన్ని మండలాల పార్టీ అధ్యక్షులు, నాయకులు, కార్యకర్తలు, జడ్పీటీసీలు, ఎంపీపీలు, వివిధ అనుభంద సంఘాల నాయకులు తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



# రాష్ట్రానికి పట్టిన పీడ వదిలించుకుందాం...చంద్రబాబుని ముఖ్యమంత్రిగా గెలిపించుకుందాం

**-టిడిపి ఎంపీ అభ్యర్థి కేశినేని శివనాథ్**
**-రోడ్లపైకి కదిలి వచ్చిన జగ్గయ్యపేట జనశ్రేణి**
**-వేలాదిమంది కార్యకర్తలతో శ్రీరామ్ రాజగోపాల్ తాతయ్య నామినేషన్ ర్యాలీ**
**-ర్యాలీలో పాల్గొన్న కేశినేని శివనాథ్, నెట్టెం రఘురాం**
**-కదం తొక్కిన నారీలోకం**
**-ర్యాలీలో అధిక సంఖ్యలో పాల్గొన్న మహిళలు**
**-ఎన్నికల ప్రచార రథానికి ముందు తాతయ్య భార్య వాణీ ( అమ్మాజీ) సందడి**
**-ఆనందోత్సాహాలతో నృత్యాలు చేసిన మహిళలు**
**-పసుపు వర్ణంగా మారిన జగ్గయ్యపేట రోడ్లు**
**-ఎండలు సైతం లెక్కచేయని ఎన్డీఏ కూటమి కార్యకర్తలు నాయకులు**
**-సైకో పోవాలి అంటూ నినాదాలు**
**-బాబు రావాలి అంటూ స్లొగన్స్**
**-జగ్గయ్యపేట లో చరిత్ర సృష్టించిన తాతయ్య నామినేషన్ ర్యాలీ**

జగ్గయ్యపేట: ఎన్టీఆర్ జిల్లాలో ఇప్పటి వరకు జరిగిన ఎన్డీయే అభ్యర్థుల నామినేషన్స్ వైసీపీ నాయకుల గుండెల్లో వణుకు పుట్టిస్తే, జగ్గయ్యపేటలో శ్రీరామ్ రాజగోపాల్ తాతయ్య నామినేషన్ ర్యాలీకి తరలివచ్చిన జగ్గయ్యపేట జనశ్రేణిని చూసి తాడేపల్లి ప్యాలెస్ లోని నాయకుల గుండెల్లో రైళ్లు పరిగెడుతున్నాయని టిడిపి విజయవాడ పార్లమెంట్ అభ్యర్థి కేశినేని శివనాథ్ అన్నారు. జగ్గయ్యపేట నియోజకవర్గంలో బిజెపి జనసేన బలపరిచిన టిడిపి అభ్యర్థి శ్రీరామ్ రాజగోపాల్ తాతయ్య నామినేషన్ భారీ ర్యాలీగా పట్టణ పురవీధుల్లో వేలాదిగా తరలివచ్చిన కార్యకర్తల మధ్య సాగింది. శ్రీరామ్ రాజగోపాల్ తాతయ్య ఇంటిదగ్గర ప్రారంభమైన ర్యాలీ ఎన్టీఆర్ సర్కిల్ కి చేరుకోవడానికి దాదాపు 3 గంటల సమయం పట్టింది. ముక్త్యాల రోడ్ , కన్యాకుమారి పాన్ షాప్ సెంటర్ మొత్తం జనంతో కిక్కిరిసిపోయింది. కులాలు, మతాలకు అతీతంగా ముస్లిం మైనారిటీ మహిళలు కూడా ఈ ర్యాలీలో పాల్గొని తమ మద్దతు తెలియజేశారు. ఈ ర్యాలీలో సగభాగం మహిళలు కనిపించడం విశేషం. బిజెపి జనసేన టిడిపి జెండాలు జగ్గయ్యపేట



వీధుల్లో రెపరెపలాడాయి. జగ్గయ్యపేట చరిత్రలోనే మునుపేన్నడు లేని విధంగా ఈ నామినేషన్ ర్యాలీ జరిగిందని ప్రజలు వారి అభిప్రాయాలు వ్యక్తపరిచారు. ప్రచార రథంపై రాజగోపాల్ తాతయ్యతో పాటు శివనాథ్, ఎన్టీఆర్ జిల్లా పార్లమెంట్ అధ్యక్షులు నెట్టెం రఘురాం ఉండగా, ప్రచార



రథానికి ముందు రాజగోపాల్ తాతయ్య భార్య వాణి (అమ్మాజీ) మహిళా కార్యకర్తలతో నడుస్తూ వారిలో ఉత్సాహం నింపారు. అలాగే చైతన్య రథం పై ఉన్న శివ నాథ్ రోడ్డుకి ఇరువైపులా ఉన్న జనాలకు మహిళలకు అభివాదం చేస్తూ కార్యకర్తల్లో జోష్ పెంచారు. ఇక ఎన్టీఆర్ సెంటర్లో ప్రజలను ఉద్దేశించి



కేశినేని శివ నాథ్ మాట్లాడారు.. ఈ నామినేషన్ ర్యాలీ విజయోత్సవ ర్యాలీని తలపిస్తుందన్నారు.. రాష్ట్రవ్యాప్తంగా ఎన్డీయే అభ్యర్థులకి నామినేషన్ కి జన సంద్రం లా ప్రజల నుంచి సంపూర్ణ మద్దతు లభిస్తుందని... ప్రజలలో మార్పు మొదలైందని తెలిపారు. కూటమి విజయాన్ని ఎవ్వరు ఆపలేరు..తెలుగుదేశం పార్టీ కి తిరుగులేదు అని తెలియజేశారు. ఎన్టీఆర్ జిల్లాలో ఏడు నియోజకవర్గాలలో ఎన్డీఏ అభ్యర్థులను గెలిపించి చంద్రబాబు కానుకగా అందించేందుకు మీరంతా కృషి చేయాలని పిలుపునిచ్చారు. తామంతా జిల్లా అధ్యక్షుడు నిత్యం రఘురాం అడుగుజాడల్లో నడిచి పార్టీ అభివృద్ధికి కృషి చేస్తామని చెప్పారు..

అనంతరం శ్రీరాం రాజగోపాల్ తాతయ్య మాట్లాడుతూ జగ్గయ్యపేటలో తాగునీరు సాగునీరు పరిష్కరించడంతోపాటు, టి డ్కో ఇల్ల 80 శాతం చంద్రబాబు పూర్తి చేసామని 20 శాతం పనులు వైసిపి గత ఐదేళ్లుగా చేయలేకపోయింది. 20 శాతం పనులు కూడా పూర్తి చేసి లబ్ధిదారులకు అందజేస్తామని తెలియజేశారు.

ఈ కార్యక్రమంలో జగ్గయ్యపేట నియోజకవర్గ టిడిపి బిజెపి జనసేన నాయకులు కార్యకర్తలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

# రాజధాని నిర్మాణాన్ని అడ్డుకున్న వైసిపి నాయకుల్ని ప్రజలు ప్రశ్నించాలి

**-కేశినేని జానకి లక్ష్మీ**
**-29వ డివిజన్ లో ఇంటింటికి ఎన్నికల ప్రచారం**
**-కేశినేని శివనాథ్ (చిన్ని) సతీమణి కేశినేని జానకి లక్ష్మీ ఎన్నికల ప్రచారం**

విజయవాడ : ఒక్క ఛాన్స్ అంటూ అధికారంలో వచ్చిన జగన్ రాష్ట్ర ప్రజల కలల రాజధాని అమరావతి నిర్మాణాన్ని అడ్డుకున్నాడు. మూడు రాజధానుల పేరుతో విభేదాలు సృష్టించటానికి ప్రయ్నతించారు. రాష్ట్రాన్ని సర్వనాశనం చేసి వదిలిపెట్టారు. ఓట్లు అడగటానికి వచ్చే వైసిపి నాయకుల్ని ప్రజలందరూ ప్రశ్నించాలని కేశినేని జానకి లక్ష్మీ అన్నారు. టిడిపి విజయవాడ ఎంపి అభ్యర్థి కేశినేని శివనాథ్ (చిన్ని) సతీమణి కేశినేని జానకి లక్ష్మీ ఎన్డీయే అభ్యర్థులైన టిడిపి విజయవాడ పార్లమెంట్ అభ్యర్థి కేశినేని శివనాథ్, సెంట్రల్ నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి బొండా ఉమామహేశ్వరరావు విజయాన్ని కాంక్షిస్తూ 29వ డివిజన్ ఇందిరా కాలనీ లో గురువారం విస్తృత స్థాయిలో ఇంటింటికి ఎన్నికల ప్రచారం చేపట్టారు.



ఇంటింటికి వెళ్లి టిడిపి సూపర్ సిక్స్ పథకాల కరపత్రాలు పంపిణీ చేస్తూ...చంద్రబాబు అధికారంలోకి రాగానే అమలు చేయబోయే సంక్షేమ



పథకాలు వివరించారు. మహిళలు ఆర్థికంగా బలోపేతం అయ్యేందుకు ఏ



విధంగా ఆ సంక్షేమ పథకాలు సహాయ పడతాయో మహిళ ఓటర్లకు తెలియజేశారు. అలాగే ప్రతి ఇంటికి సురక్షిత మంచి నీటి పంపు కనెక్షన్ ఇవ్వటం జరుగుతుందన్నారు. జగన్‌రెడ్డి రాష్ట్రమంతా అభివృద్ధి చేశామని చెప్పడం పచ్చి అబద్ధమన్నా రు. రాష్ట్రాన్ని పాలించటం చేతగాని వైసీపీ పాలకులను ఓడించాలని పిలుపునిచ్చారు.కూ టమి ప్రభుత్వం అధికారంలోకి వస్తే అన్ని వర్గాల ప్రజలకి ఉపాధి దొరుకుతుందని...యువతకు ఉద్యోగ



అవకాశాలు లభిస్తాయని చెప్పారు. కనుక ఎన్డీయే అభ్యర్థులైన కేశినేని శివనాథ్ ను ఎంపిగా, , బొండా ఉమామహేశ్వరరావు ను ఎమ్మెల్యేగా సైకిల్ గుర్తు పై ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు.

ఈ కార్యక్రమం లో డివిజన్ ఇన్చార్జి నెక్కంటి ప్రసాద్ , డివిజన్ ప్రెసిడెంట్ పి.వి.ఆర్., సెక్రటరీ సూరి, అంగిరేకుల వెంకట రాంబాబు, వెంకన్న, అరవింద్, ప్రసాద్, రత్తయ్య , సత్యనారాయణ,పైడి రాజు, కొండల రావు , జయరాం,రాజీ,రేణుకా, ఝాన్సీ, జనసేన పార్టీ ప్రెసిడెంట్ కెంబురి కృష్ణ, భవాని, రమణ లో పాటు బిజెపి, టిడిపి, జనసేన నాయకులు పాల్గొన్నారు.

### దుర్మార్గ పాలనను తరిమికొట్టడానికి

# కులమతాలకు అతీతంగా కలిసి రావాలి



**-టిడిపి ఎంపి అభ్యర్థి కేశినేని శివనాథ్ (చిన్ని)**

**-నందిగామ నియోజకవర్గ దైవ సేవకుల ఆత్మీయ సమావేశం**

**-ముఖ్యఅతిథిగా పాల్గొన్న కేశినేని శివనాథ్**

నందిగామ : బైబిల్ పట్టుకుని క్రైస్తవుడని చెప్పుకుని తిరిగితే సరిపోదు. బైబిల్ లో చెప్పినట్లు సేవ చేయాలి..అలా సేవ చేసే వాళ్లకే దైవసేవకులు మద్దతుగా నిలుస్తారని, ఈ సారి మాయ మాటలకు ఎవరు మోసపోవటానికి సిద్ధం లేరని టిడిపి విజయవాడ ఎంపి అభ్యర్థి కేశినేని శివనాథ్ అన్నారు. నందిగామ పట్టణం ఆర్.ఎస్. గార్డెన్స్ లో తెలుగుదేశం పార్టీ క్రిస్టియన్ సెల్ ఆధ్వర్యంలో నియోజకవర్గ దైవ సేవకుల ఆత్మీయ సమావేశం జరిగింది. ఈ



సమావేశానికి ముఖ్యఅతిథిగా కేశినేని శివనాథ్,నందిగామ టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి తంగిరాల సౌమ్యతో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా శివనాథ్, సౌమ్య విజయాన్ని కాంక్షిస్తూ పాస్టర్స్ ప్రత్యేక ప్రార్ధనలు చేశారు. ఈ సందర్భంగా కేశినేని శివనాథ్ మాట్లాడుతూ దైవ సేవకులైన మీరు ఎప్పుడు రాష్ట్రం బాగుండాలి...బిడ్డల భవిష్యత్తు బాగుండాలని ఆలోచిస్తారు. మీలా



ఆలోచించి సేవ చేసే నాయకుల ఎవరో మీకు బాగా తెలుసు. వారికి మీ మద్దతు వుండటంతో పాటు ఆ దేవుని ఆశీస్సులు కూడా వుండే విధంగా ప్రార్ధించాలని కోరారు. బైబిల్ పట్టుకొగానే ఎవరు నిజమైన క్రైస్తవుడు కాలేడు. బైబిల్ లో చెప్పిన విధంగా శాంతంగా వుంటూ, ఇతరులను ద్వేషించకుండా ప్రేమతో ఆదరిస్తూ...సేవ చేసే వారే నిజమైన క్రిస్టియన్ అన్నారు. తాను బైబిల్ లో చెప్పిన విధంగా సమాజానికి తనకి తోచిన విధంగా సాయం చేస్తున్నానని తెలిపారు.

పాస్టర్లకు గౌరవ వేతనం ప్రతి నెల ఇస్తానని నమ్మించి... మీ అండదండలతో అధికారంలోకి వచ్చిన జగన్ మాట తప్పాడు. అంతే కాదు క్రిస్టియన్ ఆస్తులను కబ్జా చేసేందుకు ప్రయత్నం చేశాడు. తాము 2014లో కూడా ఎన్డీయే గవర్నమెంట్ లో భాగస్వాములుగా వున్నాము..ఆ సమయంలో ఎప్పుడు చర్చి పైన కానీ, క్రైస్తవుల ఆస్తుల పైన కానీ దాడులు జరగలేదు. చంద్రబాబు నాయుడు మైనార్టీ హక్కుల పరిరక్షణకు తొలి ప్రాధాన్యత ఇస్తాడు. జగన్ లా స్వలాభం కోసం...సొంత ప్రయోజనాల కోసమే ఎన్డీయే జత కట్టలేదు. రాష్ట్ర ప్రయోజనాలు దృష్టిలో పెట్టుకుని జతకలిశాము..వైసిపి నాయకులు లాగా చీకటి ఒప్పందాలు చేసుకోలేదు. 2019 లో ఎన్డీయే నుంచి ఎందుకు బయటికి వచ్చామో ప్రజలకు చెప్పాము..ఇప్పుడు ఏ పరిస్థితుల్లో మళ్లీ జత కలుస్తున్నామో వివరించామని తెలిపారు. ప్రపంచంలోనే అత్యంత ధనవంతుడైన ముఖ్యమంత్రి జగన్ రెడ్డి..ఏ నాడు తన సొంత నిధుల నుంచి ఒక రూపాయి కూడా ఏ చర్చి నిర్మాణానికి సాయం చేయలేదని ఎద్దేవా చేశారు. పైగా క్రైస్తవుల ఆస్తులపై కన్నేశాడని మండిపడ్డారు. రాష్ట్ర ప్రయోజనాలు దృష్టిలో పెట్టుకుని సేవ చేసే వారికే ఓటు వేసి గెలిపించాలని కోరారు. అలాగే తంగిరాల సౌమ్య సౌమ్యరాలు, ఉత్తమరాలు నిజాయితీకి మారు పేరు గా వుంటారు. ఆమెను గెలిపిస్తే అత్యున్నత పదవుల్లో చూడవచ్చునన్నారు.

ఈ కార్యక్రమం లో ఎన్టీఆర్ జిల్లా క్రిస్టియన్ సెల్ అధ్యక్షులు పాస్టర్ ఊర్ల మోహన్ రావు, పాస్టర్స్ రవీంద్ర, భాగ్యరాజు, పాల్, బంకని హేమయ్య, కొండ్రు ఏసు, ఎ.ఐ.సి.సి కొనంగి జాన్ బాబు, జి.డి.ఎమ్.ఎమ్. కాలేజీ ప్రెసిడెంట్ ప్రసాద్, కంచికచర్ల మండల పార్టీ అధ్యక్షుడు కొగంటి బాబు, నందిగామ ఎలక్షన్ అబ్జర్వర్ కనపర్తి శ్రీనివాసరావు, టౌన్ పార్టీ ప్రెసిడెంట్ ఏచూరి రాములతోపాటు నియోజకవర్గ పాస్టర్లు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

# మహిళల అభ్యున్నతికి టిడిపి పథకాలు



గన్నవరం, ఏప్రిల్ 25, మేజర్ న్యూస్. తెలుగుదేశం పార్టీ ప్రకటించిన సూపర్ సిక్స్ పథకాలు మహిళల అభ్యున్నతికి ఎంతగానో తోడ్పడతాయని గన్న,వరం నియోజకవర్గం టిడిపి అభ్యర్థి యార్లగడ్డ వెంకట్రావు సతీమణి జ్ఞానేశ్వరి తెలిపారు. విజయవాడ రూరల్ మండలం ప్రసాదంపాడు గ్రామంలో గురువారం సాయంత్రం ఆమె ఇంటింటికి తిరుగుతూ ప్రజాగళం కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా తెలుగుదేశం పార్టీ ప్రవేశపెట్టిన సూపర్ సిక్స్ పథకాలను ప్రజలకు వివరిస్తూ కరపత్రాలను పంచిపెట్టారు. అనంతరం మహిళలను ఉద్దేశించి ప్రసంగిస్తూ రానున్న ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ ప్రకటించిన మహాశక్తి ఆడబిడ్డ నిధి ద్వారా ప్రతి మహిళకు నెలకు 1500 రూపాయలు ఇవ్వనున్నట్లు తెలిపారు. ఇంటర్మీడియట్ పాస్ అయిన బాలికలకు కలలకు రెక్కల పథకం ద్వారా ఉన్నత చదువులకు ప్రభుత్వం హామీ తో బ్యాంకు రుణాలను ఇవ్వనున్నట్లు చెప్పారు. యువతకు ఉద్యోగ అవకాశాలు దక్కాలన్నా, రాష్ట్రం అభివృద్ధి చెందాలన్నా టిడిపి అధినేత చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రి కావాలని అప్పుడే మన రాష్ట్రం అభివృద్ధి చెందుతుందని ఆమె తేల్చి చెప్పారు. గన్నవరం నియోజకవర్గ అభివృద్ధి కోసం జనసేన బిజెపి బలపరిచిన టీడీపీ అభ్యర్థి యార్లగడ్డ వెంకట్రావుకు ఓట్లు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని ఓటర్లకు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ టీడీపీ నాయకులు జనసేన, బీజేపీ నాయకులు, కార్యకర్తలు తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# టిడిపికి చెందిన 25 మైనార్టీ కుటుంబాలు వైఎస్ఆర్సీపీలో చేరిక

**-రాష్ట్రంలో మైనారిటీల అభివృద్ధి కోసం సిఎం.జగన్ ప్రభుత్వం పెద్దపీట వేసింది**

**-గుడివాడ నియోజకవర్గంలో మైనార్టీ సోదరుల శ్రేయస్సుకు ఎమ్మెల్యే కొడాలి నాని ఎంతో కృషి చేస్తున్నారు**

**-మైనార్టీ సోదరులందరూ సీఎం జగన్ కు మద్దతుగా నిలవాలి**

గుడివాడ, మేజర్ న్యూస్ : గుడివాడ పట్టణం కార్మిక నగర్ లో టిడిపికు చెందిన 25 టిడిపి మైనార్టీ కుటుంబాలు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీలో చేరాయి. కార్మిక నగర్లో నిర్వహించిన కార్యక్రమంలో టిడిపి మైనార్టీ కుటుంబాలకు ఎమ్మెల్యే కొడాలి నాని సోదరుడు కొడాలి చిన్ని... వైఎస్ఆర్సిపి జిల్లా ఉపాధ్యక్షుడు మండలి హనుమంతరావు పార్టీ కండువాలు కప్పి వైసిపిలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా కొడాలి చిన్ని, హనుమంతరావులను స్థానిక మైనార్టీ యువత ఘనంగా సత్కరించారు. అనంతరం మండలి హనుమంతరావు మీడియాతో మాట్లాడుతూ సీఎం జగన్ చేస్తున్న అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలు ఆకర్షితులై ఎమ్మెల్యే కొడాలి నాని చేస్తున్న పని విధానం పేద ప్రజల శ్రేయస్సు ఆయన చేస్తున్న కృషి ముగ్ధులై పెద్ద ఎత్తున మైనార్టీ సోదరులు పార్టీలో చేరడం సంతోషకరమని హర్షం వ్యక్తం చేశారు. రాష్ట్రంలో మైనారిటీల అభివృద్ధి కోసం సీఎం వైయస్ జగన్ ప్రభుత్వం



పెద్దపీట వేసిందని తెలిపారు. 2019 నుంచి మైనార్టీల అభ్యున్నతి కోసం జగనన్న ప్రభుత్వం ఎన్నో కార్యక్రమాలను విజయవంతంగా అమలు చేసిందని గతానికి, ఇప్పటికి మధ్య తేడాను మైనార్టీ సోదరులు గమనించాలని హనుమంతరావు విజ్ఞప్తి చేశారు. పేద ముస్లింలందరికీ దివంగత నేత వైఎస్సార్ రిజర్వేషన్లు అమలు చేశారని గుర్తు చేశారు. రాజకీయంగా మైనార్టీలకు ప్రభుత్వం పెద్దపీట వేస్తుందని ఈ సందర్భంగా హనుమంతరావు అన్నారు.దేశ తొలి విద్యాశాఖ మంత్రి మౌలానా అబుల్ కలాం ఆజాద్ సేవలను గుర్తుగా.. ఆయన జయంతిని మైనారిటీ సంక్షేమ దినంగా ప్రభుత్వం జరుపుతుందని తెలిపారు. 'అన్ని రంగాల్లో మైనారిటీ సంక్షేమానికి కట్టుబడి ఉన్నామని...అన్ని పదవుల్లో 50 శాతం అవకాశం బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనారిటీలకు ఇచ్చేలా సీఎం జగన్ ప్రభుత్వం ఎంతో కృషి చేస్తుందని హనుమంతరావు అన్నారు. ఈ కార్యక్రమంలో షేక్ గౌస్, షేక్ నాగరవల్లి, షేక్ మస్తాన్వలి, షేక్ అజిత్, షేక్ ఇమామ్, %ూ% ఫ్రేమ్, షేక్ సుభాని, షేక్ మీరావాలి, షేక్ బాల ఏసు, షేక్ ఫారుక్ అబ్దుల్లా, షేక్ నజీర్, కే కృష్ణ, షేక్ సుభాని, షేక్ మీ రావాలి, షేక్ మీరావాలి, ఎస్ కే బాబావాలి, షేక్ మిరావాలి, షేక్ బాషా, షేక్ జ్యోతి, టి గణేష్, కె కామేశ్వరరావు, పులయ్య పలువురు మైనారిటీ నాయకులు పాల్గొన్నారు.

# జనసేన నుండి వైసీపీలోకి భారీ చేరికలు

సీఎం జగన్ పాలన చూసి అన్ని వర్గాల ప్రజలు ఆకర్షితులవుతున్నారని తూర్పు నియోజకవర్గ వైసిపి అభ్యర్థి దేవినేని అవినాష్ అన్నారు.. అభివృద్ధి సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకొని ప్రతి ఒక్కరూ జగన్ పార్టీలో చేరుతున్నారని ఆయన చెప్పారు. 17వ డివిజన్ రాణిగారి తోట ప్రాంతానికి చెందిన 100 మంది జనసేన పార్టీకి చెందిన యువకులు జానీ ఆధ్వర్యంలో తూర్పు నియోజకవర్గ వైసిపి అభ్యర్థి దేవినేని అవినాష్ సమక్షంలో వైసిపిలో చేరారు.. అదేవిధంగా తూర్పు నియోజకవర్గ పరిధిలోని పలు డివిజన్లకి చెందిన నాయీ బ్రాహ్మణ సోదరులు దాదాపు 20 కుటుంబాలు వైయస్సార్ కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాల పట్ల ఆకర్షితులై పార్టీలో చేరడానికి ముందుకు రాగా ఈ సందర్భంగా వారికి పార్టీ కండువా కప్పి అవినాష్ సాదరంగా ఆహ్వానించారు. అనంతరం అవినాష్ మాట్లాడుతూ చంద్రబాబు పవన్ కళ్యాణ్ చేస్తున్న మోసలను దృష్టిలో ఉంచుకొని ప్రతి ఒక్కరు ఆ పార్టీలను వీడుతున్నారని గుర్తు చేశారు.. ఓటు వచ్చిన తొలిసారి జగన్ కి ఓటు వేయాలని సంకల్పంతో వైసిపిలో చేరటం సంతోషంగా ఉందన్నారు.. ఎక్కువ శాతం యువకులు జగన్ పాలన పట్ల ఆనందం వ్యక్తం చేస్తున్నారని గుర్తు చేశారు.. వారు నివసిస్తున్న ప్రాంతంలో జరిగిన అభివృద్ధి సంక్షేమం దృష్టిలో ఉంచుకొని వైసీపీలో చేరటం అభినందించదగ్గ విషయమని చెప్పారు.. ఇంతమంది యువకులను వైసీపీలో చేర్చి వారికి మంచి భవిష్యత్తు చూపించిన జాని కి అన్ని విధాలా అండగా ఉంటామని చెప్పారు.

అనంతరం జానీ మాట్లాడుతూ దేవినేని అవినాష్ రాబోయే ఎన్నికల్లో భారీ మెజార్టీతో గెలిచే విధంగా కష్టపడి పని చేస్తామని చెప్పారు.. నియోజకవర్గంలో జరిగిన అభివృద్ధికి అవినాష్ చేసిన కృషి కారణమని చెప్పారు.. ఈ కార్యక్రమంలో 17వ డివిజన్ కార్పొరేటర్ తంగిరాల రామిరెడ్డి తోపాటు వైసీపీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



# కరపత్రాల ద్వారా బొండా సిద్దార్థ ప్రచారం



విజయవాడ : ఈరోజు అనగా గురువారం సాయంత్రం 5:00"గం లకు" సెంట్రల్ నియోజకవర్గ పరిధిలోని 59 వ డివిజన్ సింగ్ నగర్ %వీఖ% బేగ్ స్కూల్ వెనకమాల రోడ్డు వద్ద నుండి సెంట్రల్ నియోజకవర్గ ప్రజలకు ఉమన్న రావాలి,సెంట్రల్ గెలవాలి అంటూ పాదయాత్రగా ప్రతి ఇంటికి తిరుగుతూ కరపత్రాల ద్వారా వివరించడం జరిగింది.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగాబీ- తెలుగుదేశం పార్టీ యువనాయకులు బొండా సిద్దార్థ పాల్గొన్నారు.ఈ సందర్భంగా బొండా సిద్దార్థ మాట్లాడుతూ మహిళలందరికీ %=జ% బస్సులో ఉచిత ప్రయాణం, తల్లికి వందనం పేరుతో మీ ఇంట్లో ఎంతమంది పిల్లలు చదువుతుంటే వారందరికీ ఒక్కొక్కరికి ఏడాదికి 15వేల రూపాయలు చొప్పున ఇవ్వడం, ఆడబిడ్డ నిధి నుంచి 18 ఏళ్ల నిండిన ప్రతి స్త్రీకి నెలకు 1500 రూపాయలు ఇవ్వడం, దీపం పేరుతో ప్రతి ఇంటికి ఏడాదికి ఉచితంగా మూడు గ్యాస్ సిలిండర్లు, ప్రతి రైతుకు సంవత్సరానికి 20వేల రూపాయలు ఆర్థిక సహాయం,20 లక్షల మంది యువతకు ఉపాధి నిరుద్యోగులకు యువకులం నిధి నుంచి నెలకు 3,000 నిరుద్యోగ భృతి, ఇంటింటికి మంచినీరు పథకం, బీసీలకు రక్షణ చట్టం తెచ్చి వారికి అన్ని విధాల అండ, అలాగే పేదలను సంపన్నలను చేసే విధంగా ఐదేళ్లలో కనీసం రెట్టింపు ఆదాయం గురించి పూర్ %ుశీ% రిచ్ అనే పథకాలు వంటివి వారికి వివరించడం జరిగినది అని తెలిపారు.జరగనున్న ఎన్నికల్లో బొండా ఉమా గారిని అసెంబ్లీకి,కేశినేని శివనాథ్ (చిన్ని) గారిని పార్లమెంటుకి పంపించాలని మీ అమూల్యమైన ఓటు సైకిల్ గుర్తుపై వేసి వారిని అఖండ మెజార్టీతో గెలిపించాలని అన్నారు.ఈ కార్యక్రమంలో బొండా వంశీ మోహన్, బంగారు నాయుడు, %ాఖ% జాన్ వలి , %ాఖ% పర్వీన్, రాజేష్, దివి ఉమామహేశ్వరరావు, కోలా దుర్గారావు, లూర్థు రాజు, మరక శ్రీనివాసరావు జనసేన నాయకులు తాడి దుర్గారావు, ఇందిరా,గౌసయ్య,చిన్న గౌసయ్య మరియు బిజెపి జనసేన టిడిపి కార్యకర్తలు నాయకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

